# గంజాయి పట్టివేత

**ఇద్దరు అరెస్టు, 6.103 కిలోల గంజాయి స్వాధీనం**

వినాయక్‌నగర్, జూలై 3 : నిజామాబాద్ జిల్లాకేంద్రంలో పలువురు వ్యక్తులు ఎండు గంజాయి అక్రమ రవాణా, విక్రయం చేస్తున్నట్లుగా సమాచారం అందడంతో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ బుధవారం దాడులు నిర్వహించి, 6.103 కిలోల గంజాయిని పట్టుకున్నది. ఇన్‌స్పెక్టర్ స్వప్న తెలిపిన వివరాల ప్రకారం.. ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు నగర శివారులోని బైపాస్ రోడ్డు పరిధిలో ఉన్న సంత్ నిరంకారి భవన్ ఎదుగుగా ఉన్న ఖాళీ స్థలములో కొంతమంది ఎండు గంజాయి అక్రమంగా తరలిస్తుండగా దాడి చేశారు. ఇర్ఫాన్‌ఖాన్ నుంచి 0.704 కేజీల ఎండు గంజాయి, మహ్మద్ యూనుస్ నుంచి 5.399 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి విలువ రూ.1.50 లక్షలు ఉంటుందని తెలిపారు. నిందితులకు సంబంధించిన రెండు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్‌ఫోన్లను సీజ్ చేశామని వివరించారు. నిందితులను విచారణ కోసం నిజామాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. దాడులు నిర్వహించిన వారిలో ఎస్సై నర్సింహాచారితో పాటు సిబ్బంది హమీద్, భోజన్న, శివకుమార్, మంజుల, ఆశన్న, లక్ష్మణ్, గంగారాం, రాజన్న ఉన్నారు.

## కలుషితమైన నీరుతాగి
## చిన్నారులకు అస్వస్థత

రెంజల్,జూలై 3 : మండలంలోని కందకుర్తి గ్రామం ఇందిరమ్మ కాలనీలో తాగునీరు కలుషితమై ఇద్దరు చిన్నారులు అస్వస్థతకు గురయ్యారు. కలుషిత నీరు తాగడంతో తమ కొడుకు, కూతురు వాంతులు, విరేచనాలతో బాధపడుతున్నట్లు తండ్రి అసిఫ్ బేగ్ తెలిపారు. ఇద్దరిని ధర్మాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్పించగా.. చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. తాగునీరు కలుషితంపై గ్రామ కార్యదర్శి సతీశ్‌చంద్రను సంప్రదించగా..ట్యాంక్ పక్కనే ప్రధాన పైపులైన్‌ను ధ్వంసం చేయడంతో నీరు కలుషితమైందని తెలిపారు. మరమ్మతులు చేపడుతామని పేర్కొన్నారు. పైపులైన్‌ను ధ్వంసం చేసిన వారిపై కేసు పెడుతామన్నారు.

ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్న చిన్నారులు

# ఐదేండ్ల పాటు సమర్థవంతమైన పాలన

మాజీ మంత్రి కేటీఆర్‌తో జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

- నేటితో ముగియనున్న జడ్పీచైర్మన్ పదవీకాలం
- కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయించిన దాదన్నగారి విఠల్‌రావు
- నేడు జడ్పీకార్యాలయంలో సన్మాన కార్యక్రమం

ఖలీల్‌వాడి, జూలై 3 : తెలంగాణ ఉద్యమకారుడు, జడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు జడ్పీ చైర్మన్‌గా ఐదేండ్ల పాటు సమర్థవంతమైన పాలన అందించారు. ఆయన పదవీ కాలం నేడు (గురువారం) ముగియనున్నది. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధికి సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 2001లో టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి ఆ పార్టీ అధినేత కేసీఆర్‌తో అడుగులు వేసి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు దాదన్నగారి విఠల్‌రావు. ఆయనను గుర్తించిన కేసీఆర్.. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 2019లో జడ్పీటీసీగా, అనంతరం జడ్పీచైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అభివృద్ధిలో జడ్పీచైర్మన్ తనదైన ముద్ర వేశారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో రూ. 32 కోట్లతో డైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణం చేయించారు. హైమాస్ట్ లైట్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. మాక్లూర్ మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా చేయించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే పీఎంజీవైఎస్ ద్వారా రూ. 3 కోట్ల 60లక్షలతో గాలిబ్‌నగర్ నుంచి మందనగర్ వరకు రోడ్లను వేయించారు. ధర్మారం, లక్కాపూర్ పరిధిలో వెయ్యి ఎకరాలకు లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకువచ్చారు. 2020లో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను దీన్‌దయాళ్ అవార్డును అందుకున్నారు. ఇందుకుగాను బహుమతిగా రూ. 50 లక్షలు జిల్లాకు రావడంతో వాటితో జడ్పీప్రాంగణంలో మడిగెలను ఏర్పాటు చేయించారు. ఇందులో ఆయన సొంత డబ్బులు కూడా కొన్ని వినియోగించి మడిగెల ద్వారా జడ్పీ కార్యాలయానికి రెవెన్యూ పెంచారు. పుణెలో శిక్షణకు రాష్ట్రం నుంచి నిజామాబాద్ జడ్పీ చైర్మన్‌ను ఆహ్వానించడం గర్వించదగిన విషయం. అందరితో కలుపుగోలుగా ఉండి, జనాభా ప్రాతిపదికన పనులకు రూ. 32 కోట్లు పంపిణీ చేశారు. ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు ప్రతిఒక్కరూ మెచ్చుకునేలా పనులు చేశారు. పదవీ కాలం ముగియడంతో నేడు (గురువారం) జడ్పీ కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

## 'పింఛన్ల పెంపు తేదీని ప్రకటించాలి'

మాట్లాడుతున్న వీహెచ్‌పీఎస్, ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు

ఖలీల్‌వాడి, జూలై 3: ఎన్నికల సమయంలో చేయూత పథకం ద్వారా పింఛన్లు పెంచుతామన్న మాటను సీఎం రేవంత్‌రెడ్డి నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ నెల 5వ తేదీలోగా పింఛన్ల పెంపు తేదీని ప్రకటించకపోతే కలెక్టరేట్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. నగరంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చేయూత పథకం ద్వారా పింఛన్లు పెంచుతామని చెప్పి.. నేటికి ఆరు నెలలు గడిచినా పింఛన్లు పెంచకపోవడం.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పింఛన్‌దారులను విస్మరించడమేనన్నారు. 5న కలెక్టరేట్‌ను ముట్టడించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా కోఆర్డినేటర్ సరికల పోశెట్టి, వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారాయణ, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు బీరప్ప, నాయకులు యమున, భూమయ్య, ప్రవీన్, రాములు, సలీం, మహేశ్ పాల్గొన్నారు.

# 'టాస్క్' ఆధ్వర్యంలో క్యాంపస్ రిక్రూట్‌మెంట్

మాట్లాడుతున్న కళాశాల డైరెక్టర్ దుష్యంత్, పాల్గొన్న టాస్క్, జెన్‌ఫ్యాక్ట్ ప్రతినిధులు

బోధన్, జూలై 3: బోధన్ పట్టణంలోని ఉషోదయ జూనియర్ కళాశాలలో ఆ కళాశాల సహకారంతో తెలంగాణ నైపుణ్యాల అభివృద్ధి సంస్థ (టాస్క్) ఆధ్వర్యంలో బుధవారం ప్రాంగణ నియామక ప్రక్రియ చేపట్టారు. ప్రముఖ బహుళ జాతి సంస్థ 'జెన్‌ఫ్యాక్ట్' కంపెనీ అసోసియేటివ్ ఉద్యోగాల కోసం రిక్రూట్‌మెంట్ నిర్వహించారు. ఉషోదయ డిగ్రీ కళాశాల యాజమాన్యం, 'టాస్క్' ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. నిజామాబాద్, కామారెడ్డి, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి తదితర జిల్లాలకు చెందిన 19 కళాశాలల నుంచి మొత్తం 140 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నాలుగు దశల్లో జెన్‌ఫ్యాక్ట్ ప్రతినిధులు ఈ ఎంపిక ప్రక్రియను నిర్వహించి, 20 మంది అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరిలో ఉషోదయ కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు.. వి.భావన, ఎల్.మౌనిక, ఎన్.చరిత, బి.సూర్యకాంత్, తబస్సుమ్, ఆరిబా ఉన్నారు. ఎంపికైన విద్యార్థులను ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ వి.సూర్యప్రకాశ్ శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. కార్యక్రమంలో 'టాస్క్' జిల్లా మేనేజర్ విశ్వనాథ్‌రెడ్డి, 'జెన్‌ఫ్యాక్ట్' హెచ్‌ఆర్ అధిపతి శ్యాంసన్, ఉషోదయ విద్యాసంస్థల డైరెక్టర్ వి.దుష్యంత్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ మచ్చర్ల గంగాధర్, హరికృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

# భర్త కోసం భార్య ఆందోళన

- భర్త ఆచూకీ చెప్పాలని డిమాండ్
- అత్తగారింటి ఎదుట పిల్లలతో కలిసి బైఠాయింపు
- ఆర్మూర్ హౌసింగ్‌బోర్డు కాలనీలో ఘటన

అత్తగారింటి ఎదుట ఇద్దరు పిల్లలతో ధర్నా చేస్తున్న కోడలు

ఆర్మూర్‌టౌన్, జూలై 3: తన భర్త ఆచూకీ చెప్పాలని, తాను అత్తగారింట్లో ఉండేలా న్యాయం చేయాలని కోరుతూ ఓ వివాహిత మంగళవారం ఆందోళన చేపట్టింది. ఆర్మూర్ పట్టణంలో ఆలస్యంగా వెలుగులో చూసిన ఘటన వివరాలు.. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డుకు చెందిన సాత్‌పుతే గిర్మాజి అశ్విని తన భర్త అరవిందకుమార్ ఆచూకీ చెప్పాలంటూ అత్తగారింటి ఎదుట ఆందోళన చేపట్టింది. వెంటనే తన భర్త ఎక్కడ ఉన్నాడో చెప్పాలని డిమాండ్ చేసింది. ఓ బొటిక్ వర్క్ చేసే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని, మూడేండ్లుగా తనను దూరం పెడుతున్నాడని ఆరోపించింది. తనకు న్యాయం చేయాలని, భర్త ఇంట్లో ఉండేలా చూడాలని వేడుకున్నది. తనను ఇంట్లోకి రాకుండా అత్తింటివారు అడ్డుపడుతున్నారని పేర్కొన్నది.

## బాలికను నమ్మించి మోసం చేసిన యువకుడు

- సాంకేతిక పరిజ్ఞానంతో ఆచూకీ కనుగొన్న పోలీసులు
- నిందితుడిపై పాక్సో కేసు నమోదు
- వివరాలు వెల్లడించిన ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు

లింగంపేట, జూలై 3: మైనర్‌ను పెండ్లి చేసుకుంటానని మోసం చేసిన కేసులో నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. లింగంపేట పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా కడ్తాల్ మండలంలోని ఉప్పుగూడ గ్రామానికి చెందిన కాలే భాస్కర్ శంషాబాద్‌లోని సోదరి ఇంట్లో ఉంటూ ఓ కంపెనీలో డెలివరీ బాయ్‌గా పని చేస్తున్నాడన్నారు. అతడు లింగంపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికకు నెల రోజుల క్రితం ఇన్‌స్టాగ్రాంలో పరిచయం అయినట్లు తెలిపారు. బాలికను ప్రేమిస్తున్నానని, పెండ్లి చేసుకుంటానని నమ్మించాడన్నారు. భాస్కర్ మాటలను నమ్మిన మైనర్ జూన్ 26న ఇంట్లోంచి వెళ్లిపోయిందని తెలిపారు. దీంతో ఆమె తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడని చెప్పారు. మిస్సింగ్ కేసు నమోదు చేసి, సాంకేతిక పరిజ్ఞానంతో సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా ఆచూకీ కనుగొన్నట్లు తెలిపారు. బాలికను నమ్మించి మోసం చేసిన భాస్కర్‌పై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వివరించారు. విలేకరుల సమావేశంలో ఎస్సై చైతన్యారెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఫోర్త్ టౌన్ ఎస్సైపై శాఖాపరమైన చర్యలు

వినాయక్‌నగర్, జూలై 3 : నిజామాబాద్ డివిజన్ పరిధిలోని ఫోర్త్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న సంజీవ్‌పై పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ డిపార్ట్‌మెంటల్ యాక్షన్ తీసుకుంటూ ఆదేశాలు జారీచేసినట్లు సమాచారం. సదరు ఎస్సై విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు సీపీ దృష్టికి రావడంతో వేటు వేసినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. గతంలో ఓ గొడవ కేసు దర్యాప్తు సక్రమంగా నిర్వర్తించలేదని, కేసులో బాధితులైన వారు రెండు రోజుల క్రితం సీపీకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సదరు ఎస్సైపై చర్యలు తీసుకున్నారు. ఫోర్త్ టౌన్ ఎస్సై సంజీవ్‌ను ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలిందిగా సీపీ ఆదేశించారు. ప్రస్తుతం ఫోర్త్ టౌన్ ఎస్సై బాధ్యతలను ఎస్సై-2గా వ్యవహరిస్తున్న పాండేరావ్‌కు అప్పగించారు.

## పాముకాటుతో మహిళ మృతి

ఎల్లారెడ్డి రూరల్, జూలై 3: ఎల్లారెడ్డి బల్దియా పరిధిలోని బాలాజీనగర్ తండాకు చెందిన రుడావత్ కమల(44) పాముకాటుతో మృతి చెందినట్లు ఎస్సై మహేశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కమల మంగళవారం రాత్రి ఇంట్లో నిద్రించగా పాము కాటు వేసింది. వెంటనే కుటుంబీకులు ఎల్లారెడ్డి ప్రభుత్వ దవాఖానకు, అక్కడి నుంచి కామారెడ్డి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించి బుధవారం ఉదయం మృతిచెందిందని ఎస్సై తెలిపారు. మృతురాలి భర్త వెంకట్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.




# ఇది రుణ భారతం

న్యూఢిల్లీ, జూలై 3: భారత్.. అధిక రుణ భారాన్ని ఎదుర్కొంటున్నదని ఎన్‌సీఏఈఆర్ డైరెక్టర్ జనరల్ పూనమ్ గుప్తా అన్నారు. దేశ జీడీపీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అప్పులు దాదాపు 82 శాతంగా ఉన్నట్లు చెప్పారు. అయితే చాలావరకు రుణాలు స్థానిక కరెన్సీ అయిన రూపాయల్లోనే ఉండటం, దేశ వృద్ధి రేటు కూడా ఆకర్షణీయంగా ఉన్న కారణంగా ఇప్పటికైతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎన్‌సీఏఈఆర్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో గుప్తా మాట్లాడుతూ.. మొత్తం అప్పుల్లో మూడింటా ఒక వంతు రాష్ట్రాలవని చెప్పారు. రాబోయే ఐదేండ్లలో రుణ భారం మరింతగా పెరిగేందుకు వీలుందన్నారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వ హామీ ఉండటం వల్ల రాష్ట్రాలపై పెద్దగా ప్రభావం పడకపోవచ్చన్నారు.

**ఎన్నికల హామీలతో..**

సాధ్యం కాని హామీలతో అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వస్తున్న వివిధ పార్టీల వల్లే రాష్ట్రాల అప్పులు ఇంతలా పెరుగుతూపోతున్నాయని తక్షశిల ఇన్‌స్టిట్యూషన్ కౌన్సిలర్ ఎం గోవింద రావు ఈ సందర్భంగా అభిప్రాయపడటం గమనార్హం. గత ఏడాది ఆఖర్లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ సైతం పెద్ద ఎత్తున సబ్సిడీలు, సంక్షేమ పథకాలు, రుణ మాఫీ హామీలతోనే అధికారంలోకి వచ్చినది తెలిసిందే. ముందుగా చెప్పినట్టుగా ఈ హామీల అమలుకు ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటుండగా.. తీవ్రంగా వేధిస్తున్న నిధుల కొరతనూ చూస్తూనే ఉన్నాం. ఈ నేపథ్యంలో ఎన్‌సీఏఈఆర్ చర్చలో పాల్గొన్న గోవింద రావు వ్యాఖ్యలు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఇదిలావుంటే 2022-23 నాటికి పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, బీహార్ రాష్ట్రాల అప్పులే మిగతా రాష్ట్రాలకన్నా ఎక్కువగా ఉన్నాయి. అయితే ముమ్ముందు ఈ జాబితాలో దక్షిణాది రాష్ట్రాల పేర్లూ ఉంటాయన్న అంచనాలు వస్తుండటం గమనార్హం.

# ఇక పెద్దగా లాభాలుండవ్

## దేశీయ స్టాక్ మార్కెట్లపై ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ఎంఫ్ అంచనా
## రాబోయే మూడేండ్లూ అంతంతమాత్రంగానే సూచీల కదలికలు

ముంబై, జూలై 3: రాబోయే మూడు సంవత్సరాలు మదుపరులకు ఈక్విటీ మార్కెట్లలో పెట్టిన పెట్టుబడులు ఆశించిన స్థాయిలో రాబడులను అందించకపోవచ్చని ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ మ్యూచువల్ ఫండ్ (ఎంఎఫ్) చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ ఆర్ జానకిరామన్ అంచనా వేస్తున్నారు. గడిచిన మూడేండ్ల మాదిరిగా దేశీయ స్టాక్ మార్కెట్లు తదుపరి మూడేండ్లు పరుగులు పెట్టకపోవచ్చని బుధవారం ఇక్కడ జరిగిన ఓ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన విలేఖరులతో మాట్లాడుతూ అభిప్రాయపడ్డారు. కానీ ఇతర పెట్టుబడి సాధనాలతో పోల్చితే మాత్రం ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్స్ మెరుగ్గానే ఉంటాయన్నారు. అయితే అటు సెన్సెక్స్, ఇటు నిఫ్టీ ఆల్‌టైమ్ హైని తాకిన నేపథ్యంలో జానకిరామన్ అంచనా మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది.

**లాభాల స్వీకరణ దిశగా..**

ప్రస్తుతం మార్కెట్ వాల్యుయేషన్స్ అధికంగా ఉన్నాయన్న జానకిరామన్.. నిజానికి గత కొన్నేండ్లుగా ఆయా కంపెనీల ఆర్థిక ఫలితాలను మించి వాటి షేర్లు ట్రేడ్ అవుతున్నాయని చెప్పారు. అయితే ఇకపై మదుపరులు తమ పెట్టుబడులను తిరిగి తీసుకునే దిశగా అడుగులు వేయబోతున్నారన్నారు. సూచీలు జీవనకాల గరిష్ఠాల్లో ఉన్న వేళ లాభాల స్వీకరణకు ఇన్వెస్టర్లు పెద్దపీట వేస్తారని చెప్తున్నారు. కాగా, స్టాక్ మార్కెట్లలోకి పెద్ద ఎత్తున వస్తున్న ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ల (ఐపీవో) పైనా స్పందించారు. కొత్తగా లిస్టింగ్ అవుతున్న సంస్థలు అందివచ్చిన సొమ్మును తెలివిగా వాడుకోవాలని సూచించారు. ఇదిలావుంటే ఓ మల్టీక్యాప్ కొత్త ఫండ్‌ను ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ఆఫర్ చేస్తున్నది. ఈ నెల 8న మొదలై.. 22న ముగుస్తుంది. ఒక్కో యూనిట్ రూ.10కి లభిస్తుంది.

**రూ.445.43 లక్షల కోట్లకు..**

బీఎస్‌ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రికార్డు స్థాయిలో బుధవారం రూ.445.43 లక్షల కోట్లకు చేరింది. భారీ లాభాల నడుమ మదుపరుల సంపద రూ.4,45,43,642.29 కోట్లు (5.33 ట్రిలియన్ డాలర్లు)గా నమోదైంది. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ 0.86 శాత0 చొప్పున పెరిగాయి. రంగాలవారీగా బ్యాంకింగ్ షేర్లు 1.75 శాతం లాభపడ్డాయి. ఆర్థిక సేవలు, టెలీకమ్యూనికేషన్స్, సర్వీసెస్, ఇండస్ట్రియల్స్, ఎఫ్‌ఎంసీజీ సూచీలు 1.55 శాతం నుంచి 0.81 శాతం వరకు పుంజుకున్నాయి. అదానీ పోర్ట్స్ షేర్ విలువ అత్యధికంగా 2.49 శాతం పెరిగింది. కొటక్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎస్బీఐ, పవర్‌గ్రిడ్ షేర్లు ఆకర్షణీయ లాభాలను అందుకున్నాయి.

### తొలిసారి 80వేలకు సెన్సెక్స్

బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్‌ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ మరో చారిత్రక స్థాయిని తాకింది. తొలిసారి 80,000 మార్కుపైకి వెళ్లింది. గరిష్ఠంగా 80,074.30 వద్దకు చేరింది. అయితే మదుపరుల అమ్మకాల ఒత్తిడితో రికార్డు స్థాయిని నిలుపుకోలేకపోయింది. అయినప్పటికీ 545.35 పాయింట్లు లేదా 0.69 శాతం ఎగిసి మునుపెన్నడూ లేనివిధంగా 79,986.80 వద్ద స్థిరపడింది. కాగా, కేవలం 3 నెలల్లోనే సూచీ ఏకంగా 5వేల పాయింట్లు పెరగడం గమనార్హం. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్‌ఎస్‌ఈ) సూచీ నిఫ్టీ సైతం 162.65 పాయింట్లు లేదా 0.67 శాతం ఎగిసి మొదటిసారి 24,286.50 వద్ద నిలిచింది. ఒకానొక దశలోనైతే 24,307.25 వద్దకు వెళ్లి ఇంట్రా-డే హైని నెలకొల్పింది.

### సెన్సెక్స్ హైలైట్స్

| తేదీ | పాయింట్లు |
|---|---|
| 07-02-2006 | 10,000 |
| 11-12-2007 | 20,000 |
| 26-04-2017 | 30,000 |
| 03-06-2019 | 40,000 |
| 03-02-2021 | 50,000 |
| 24-09-2021 | 60,000 |
| 11-12-2023 | 70,000 |
| **03-07-2024** | **80,000** |

## వాణిజ్య

### కియా సెల్టోస్ ప్రియం

న్యూఢిల్లీ, జూలై 3: దేశీయంగా అత్యంత ప్రజాదరణ పొందిన సెల్టోస్ ధరను పెంచుతున్నట్లు కియా ప్రకటించింది. ఈ నెల నుంచే అమలులోకి వచ్చేలా సెల్టోస్ కార్ ధరను రూ.2 వేల నుంచి రూ.19 వేల వరకు పెంచుతున్నట్లు తెలిపింది. దీంతో ఈ కారు రూ.10.90 లక్షల నుంచి రూ.20.37 లక్షలలోపు లభించనున్నది.

### ఏజీప గ్రీన్‌ప్యాక్ 230 కోట్ల పెట్టుబడి

హైదరాబాద్, జూలై 3: గ్లాస్ ఉత్పత్తుల సంస్థ ఏజీఐ గ్రీన్‌ప్యాక్ భారీ పెట్టుబడులకు సిద్ధమవుతున్నది. వ్యూహాత్మక వ్యాపార విస్తరణలో భాగంగా హైదరాబాద్, భువనగిరి, ఇస్నాపూర్ ప్లాంట్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి, నూతన టెక్నాలజీని అందుబాటులోకి తేవడానికి రూ.230 కోట్ల మేర పెట్టుబడి పెట్టబోతున్నట్లు కంపెనీ సీఈవో రాజేశ్ ఖోస్లా తెలిపారు. అలాగే మధ్యతూర్పు, యూరప్ దేశాల్లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడంలో భాగంగా ఎగుమతులను పెంచుకుంటున్నట్లు ప్రకటించారు. ఏడాది క్రితం అందుబాటులోకి వచ్చిన భువనగిరి ప్లాంట్‌లో ప్రస్తుతం రోజుకు 154 టన్నుల గ్లాస్ ఉత్పత్తి అవుతున్నదని, నూతన టెక్నాలజీ కోసం ఆర్‌అండ్ డీ సెంటర్‌ను కూడా మరింత బలోపేతం చేస్తున్నట్లు ప్రకటించారు. 160 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్‌తో 2,400 మందికి ఉపాధి లభిస్తున్నాయి.

### వోల్వో ఈవీ కారు!

న్యూఢిల్లీ, జూలై 3: స్వీడన్‌కు చెందిన ఆటోమొబైల్ దిగ్గజం వోల్వో.. దేశీయ మార్కెట్‌పై మరింత పట్టు సాధించడానికి ప్రయత్నాలను వేగవంతం చేసింది. దేశీయంగా ఈవీలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఇక్కడ ఈవీలను మాత్రమే విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఇక నుంచి ప్రతీయేటా ఒక్కో ఈవీ మాడల్‌ను అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు కంపెనీ ప్రెసిడెంట్ మార్టిన్ తెలిపారు. ఇక నుంచి పెట్రోల్, డీజిల్ వాహనాల విక్రయాలను నిలిపివేసే యోచనలో సంస్థ ఉన్నట్లు తెలుస్తున్నది.

# 10 లక్షల కోట్లకు దేశీయ ఆహార మార్కెట్

## 2030 నాటికి చేరుతుందని అంచనాలు

న్యూఢిల్లీ, జూలై 3: దేశీయ ఆహార సేవల పరిశ్రమ అంచనాలకుమించి రాణిస్తున్నది. 2030 నాటికి ఈ రంగం రూ.10 లక్షల కోట్లకు చేరుకుంటుందని బెయిన్ అండ్ కంపెనీ, స్విగ్గీ సంయుక్తంగా 'హా ఇండియా ఈట్స్ పేరుతో విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. అలాగే కస్టమర్లు 45 కోట్లకు చేరుకోనున్నట్లు తెలిపింది. ప్రస్తుతం రూ.5.5 లక్షల కోట్ల స్థాయిలో ఉన్నది. వచ్చే ఏడేండ్లలో ప్రతియేటా 10-12 శాతం మధ్యలో వృద్ధిని నమోదు చేసుకుంటుందన్న సర్వే.. 2030 నాటికి రూ.9 లక్షల కోట్ల నుంచి రూ.10 లక్షల కోట్లకు చేరుకుంటుందని వెల్లడించింది.

- ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ విభాగం ప్రతియేటా 18 శాతం వృద్ధిని నమోదు చేసుకోనున్నది.
- 2023లో 12 శాతంగా ఉన్న వినియయం 2030 నాటికి 30 శాతానికి చేరుకుంటుందన్న అంచనా.
- భారత్‌లో కంటే చైనాలో నాలుగు రెట్లు అధికంగా రెస్టారెంట్లు ఉన్నాయి.
- ప్రస్తుతం 32-34 కోట్లుగా ఉన్న ఆహార సేవల మార్కెట్ కస్టమర్లు..వచ్చే ఆరేండ్లలో మరో 11 కోట్లు పెరిగి 43 నుంచి 45 కోట్లకు పెరగనున్నారు.
- దేశవ్యాప్తంగా 50 నగరాల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ సర్వేను రూపొందించింది.

### స్టార్ హెల్త్ 'హోమ్ హెల్త్‌కేర్' సేవలు

చెన్నై, జూలై 3: స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ.. ఇంటివద్దనే హెల్త్‌కేర్ సేవలు ప్రారంభించింది. కస్టమర్లకు ఇంటి వద్దనే ఆరోగ్యానికి సంబంధించిన సేవలు అందించాలనే ఉద్దేశంతో కేర్24, పోర్టీ, కాల్ హెల్త్, అతుల్య హోమ్‌కేర్, అర్గాల వంటి సంస్థలతో ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. ఇంటి వద్దనే జ్వరం, గ్యాస్ట్రో సమస్యలు, మూత్ర నాళాల్లో ఇన్ఫెక్షన్ వంటి రోగులకు చికిత్స అందించనున్నారు. ఈ సేవలకోసం టోల్-ఫ్రీ నంబర్ 044-69006900 లేదా స్టార్ హెల్త్ మొబైల్ యాప్‌ను సంప్రదించాలని సూచించింది. ఇలా సంప్రదించిన వారికి వీలైనంత త్వరగా డాక్టర్ వారి దగ్గరికి వచ్చి చికిత్స చేయనున్నారు. ఐదు రోజులపాటు చికిత్స కోసం డాక్టర్ ఫీజుతోపాటు నర్స్‌కు అయ్యే రూ.7000-7,500 ఖర్చు ను సమ్ అస్యూర్డ్ కింద కట్ చేసుకోనున్నారు.

# కూత కూయదిక

*ఆర్థిక సుడిగుండంలో చిక్కుకొని విలవిల • నాలుగేండ్లకే మూతపడ్డ దేశీయ స్టార్టప్*




- ఒక దశలో రోజువారి యాక్టివ్ కస్టమర్లు 21 లక్షల మంది.. నెలవారీగా కోటి మందికి తగ్గకుండా ఉన్నారు.
- సంస్థలో టైగర్ గ్లోబల్, ఏసల్, 3వన్4 క్యాపిటల్, కలారి క్యాపిటల్‌లు పెట్టుబడులు పెట్టాయి.
- హి